# తిరుచురాపల్లి-చింతకాయపచ్చడి

నేనూ, మూర్తీ కన్యాకుమారి దాకా ప్రయాణం పెట్టుకుని పది రోజులు సెలవు తీసుకున్నాం ఉద్యోగానికి.

వయస్సులో ఉన్నప్పుడే పెళ్ళాం బిడ్డల్ని వెంట తీసుకుని వోపిగ్గా నాలు గూళ్ళూ తిరిగి రమ్మన్నారు పెద్దలు. అందునా చేతిలో డబ్బులు పూరికే అల్లాడి తాం కాలు ఒక చోట నిలవనివేది నిజం.

సరిగ్గా ఇంకా నాలుగు రోజులకు వెళతాం అనగా మా మామయ్య ఇంటికి వస్తూనే "ఏరా సత్యం! . . .కన్యాకుమారి దాకా వెళుతున్నావుట గదా. . . శ్రీరంగంలో దిగుతావా?" అన్నాడు.

"అన్నీ చూడాలనే బయలుదేరుతున్నాం మామయ్యా!" అన్నాను.

"అయితే ఒక పని చేయురా నాయనా. అలివేలు ఎవ్వరైనా వచ్చే వాళ్ళుంటే కాస్త చింతకాయ పచ్చడి పంపమని ఒకటే ఉత్తరాలు రాస్తూంది. . . రేపు డబ్బు తీసుకొస్తా ఇస్తాను కాని పట్టుకెళ్ళి ఇస్తావా?" అన్నాడు.

ఎల్లా కాదన్నా ఆయన నాకు మేనమామ. మా అమ్మకు స్వయానా తమ్ముడు. . . అంతే కాకుండా మేం కష్టాలల్లో ఉన్నప్పుడు నన్ను ఆదుకుని మూడు సంవత్సరాలు వాళ్ళింట్లో తిండి పెట్టిన వాడు. . .

అంత కావాలిసిన వాడు ఆ మాత్రం చిన్న పని చెప్పినప్పుడు కాదని ఎలా అనగలను?

"తప్పకుండా మామయ్యా" అన్నాను. "అదెంత పని. నువ్వింతగా చెప్పాలా?"

అలివేలు ఆయన కూతురు. . . అల్లుడు అక్కడ బి హెచ్ ఇ ఎల్ లో పని చేస్తున్నాడు.

■ ■ ■

"రాక్‌ఫోర్ట్ దగ్గర నులుచుంటే మీకు బి హెచ్ ఇ ఎల్‌కు సిటీ బస్సు దొరుకుతుంది." మా పుణ్యమే నన్నట్టుగా తిరుచురాపల్లిలో తెలుగు తెలిసిన ఒక అరవాయన కనబడి దారి చెప్పాడు.

మా ప్రోగ్రామ్ అక్కడ ఒక్క రోజు. అందునా ఆ రోజు ఉదయాన పళని నుంచి ఎనిమిది గంటలకు బయలుదేరిన వాళ్ళ అనుకున్న బస్సు దొరక్క మధ్యాహ్నానికి కాని రాలేకపోయాం. . . రాగానే సామాన్లు బస్టాండు క్లోక్ రూమ్‌లో పడేసి, హోటల్లో అన్నం తిన్నాం లనిపించి శ్రీరంగం బయలుదేరాం. . . దైవ దర్శనం అయింది.

అంతా రాక్‌ఫోర్ట్ దగ్గిర దిగాం.

కొండ మీద శివాలయం... విఘ్నేశ్వరాలయం కన్పులు పడువుగా కనిపడుతున్నాయి.

"ఆల్ రైట్ మూర్తీ! నేను గంటలో వచ్చేస్తాను. . . ఈ లోగా కొండెక్కి దేవుణ్ణి చూసి బస్ స్టాండ్ దగ్గరకు వచ్చేయండి. . . ఎంత పొద్దు పోయినా తంజావూరు చేరాలి."

నేనూ, సావిత్రి బయలుదేరాం.

చేతిలో బరువైన సంచీ. . . అందులో మామయ్య తన కూతురు అలివేలుకు ఎంతో ప్రేమగా ఇవ్వమని ఇచ్చిన చింతకాయ పచ్చడి డబ్బా. . . ఆరు రోజుల బట్టీ అతి జాగ్రత్తగా మోసుకొస్తున్న ఆస్తి. . . అందులో పిల్లల కంటూ ఒక డజను అరటిపళ్ళు కొన్నది సావిత్రి. . . అదో బరువు.

భాష అర్థం కాని మనుష్యుల మధ్యగా తోసుకుంటూ బి హెచ్ ఇ ఎల్ బస్సు ఎక్కేశాం తరవాత సావు గంటకు. . .

తిరుచురాపల్లి అంటువ్యైన వూరే. . .

సిటీ దాటి. . . పొలాలు దాటి. . . ఫాక్టరీలు దాటి. . . రైలు స్టేషన్ దాటి. . . వెళుతూంటే కారు. . .

దూరంగా బారులు దీర్చిన క్వార్టర్స్. . .

బయలుదేరిన అర గంటకు ఆగిన కారులో నుంచి ఆ క్వార్టర్స్ ముందు నేనూ, సావిత్రీ చింతకాయ పచ్చడి సంచీతో దిగాం.

అప్పుడే మొదలయినాయి మా కష్టాలు. . .

ఇంటి నెంబరు చూపించి ఒక ఆయన్ను అడిగితే . . . "మీరు ఈ స్టేజీలో కాదు ముందు స్టేజీలో దిగి ఉండవలసింది. . . ఆ ఇంటికి చాలా దగ్గర" అన్నాడు.

చేసేదేం వుంది... చేతిలో చింతకాయపచ్చడి సంచీతో రోడ్డు పట్టుకుని నడవటం మొదలు పెట్టాం. . . రిక్షా ఎక్కుదామన్నా కనుచూపు మేరలో ఎక్కడా కనబడటం లేదు.

ఫర్లాంగు నడిచామో, లేదో అందునా ఆరు రోజుల బట్టీ అన్ని వూళ్ళూ తిరుగుతున్నామా సావిత్రి కాళ్ళ నొప్పులని అనటం మొదలు పెట్టింది.

ఇంటి నెంబర్లు చూచుకుంటూ నడుస్తున్నాం..

అలివేలు వాకిట్లో నిలబడి పరుగెడుతున్న తన రెండేళ్ళ కొడుకుని కేక లేస్తూ పిలుస్తూంది. నన్ను సావిత్రిని చూస్తూనే, "రండి. . .రండి" అంటూ ఆహ్వానించింది.

మా కాళ్ళనొప్పులు ఇక తీరినట్లుగా మా ముఖాలు విప్పారినయి.

> **ప్రేమ**
>
> ప్రేమ అన్నది ప్రకృతి ఏర్పరచిన చిత్రం. దానికి ఊహల రంగులు చెక్కుతుంటాం మనం.
>
> —షెల్లీర్

మా మరదలు పిల్ల కనక ఇంత ఉప్మా చేసి పడేసిందంటే (అన్నిటినంటే తేలికయిన టిఫిన్ కనక) కాస్త కడుపులో ఆత్మారాముడుకూడా శాంతపరిచి మమ్మల్ని సరిగ్గా బస్సు స్టాండుకు చేర వేస్తుంది.

"ఇదుగో చూమ్మా తల్లీ! మీ నాయన పంపిన ఆస్తి. . . శుభ్రంగా ఒక జాడీలో పెట్టుకుని పది రోజులకు ఒకసారి తిరగమోత పెట్టుకుని నోరుకు తింటే స్వర్గంలో తిరుగుతున్నట్లే ఉంటుంది."

"థాంక్స్ బావా. . . మొన్ననే నాన్న దగ్గర నుండి ఉత్తరం వచ్చింది. . . మీరొస్తున్నట్లు. . . చింతకాయ పచ్చడి తెస్తున్నట్లు. ఎన్నాళ్ళయిందో కమ్మటి చింతకాయపచ్చడి తిని. . . దబ్బా ఇచ్చెయ్యండమ్మకో." అన్నది లొట్ట లేస్తూ అప్పుడే తినేస్తున్నట్లుగా.

"అలాగా. . ."

కుశల ప్రశ్నలయినయి. . . కాళ్ళు కడుక్కోవటాలు. . . మంచినీళ్ళు తాగటాలు ఒక అరగంట మాటలు. . . అలా. .. అలా దొర్లిపోయినయి. .

"ఇక నాకు సెలవు ఇప్పిస్తే వెళ్ళి పోతాం. . అక్కడ మా స్నేహితుడు ఏం గాభరా పడుతున్నాడో", అన్నాను ఇక లేస్తాం అన్నట్లుగా కదులుతూ.

"అదేమిటి. . . మీ తమ్ముడు వచ్చిం దాకా ఉండరా ఏమిటి. . . అయినా భోజనం చేయకుండా ఎలా వెళతారు?" అన్నది అలివేలు.

"ఏదేం లాభం లేదు తల్లీ. . . ప్రోగ్రామ్ అంటే ప్రోగ్రామ్. . . రాత్రికి తంజావూరు వెళ్ళి పోవాలి సి. టే." అన్నాను ఖచ్చితంగా వెళ్ళిపోవాలి అన్నట్లుగా.

నా మొండితనం దానికి తెలుసు. లాభం లేదనుకున్నట్లే ఉన్నది. ఇక ఆ విషయాన్ని సాగ తీయకుండా అయితే ఉండండి. . . ఉప్మా చేస్తాను. పది నిమిషా "లల్లో" అంటూ లేచి చీర చెంగును నడుముకు బిగించి వంట ఇంటో కాలు పెట్టింది. తరవాత అన్నట్లుగానే పదినిమిషాలలో చక్కటి ఉప్మా చేసి ప్లేట్లల్లో పెట్టి మా ముందు పెట్టేసింది.

ఇప్పుడు వూళ్ళోకి వెళ్ళటానికు సిటీ బస్సులు ఉన్నాయో లేదో అనుకుంటూ భయ పడుతూనే బయటకు వచ్చాం.

నా అదుర్దా పెంచుతూ సూర్యుడు పడమటి కొండల్లోకి జారిపోయాడు. మూర్తి గాభరా పడుతుంటాడు. . . తంజావూరుకు బస్సు దొరుకుతుందో లేదో?. . .

బస్సు స్టాండులో అర్ధ గంట నిలుచున్నా బస్సు రాలేదు.

ఎండి నన్నా కదిలించినా ఏదో అరవంలో మనకు అర్థం గాకుండా చెప్పుకు వెళ్ళి పోతున్నాడు... సావిత్రి కాళ్ళ నెప్పులో అంటుంది.




"సిటీ బస్సులోనే సదా వస్తుంది... మహా ఉంటే అయిదారుకిలో మీటర్లు ఉంటుంది. నడుద్దామా?

"పదండి. సుప్రభాతం కంటే నడవటమే హాయిగా ఉంటుంది."

మా మామయ్య కోసం, మా మామయ్య చింతకాయ పచ్చడి కోసం నేను శ్రమ పడటంలో బాధ లేదు... దాని కెక్కడ పచ్చి గొడవ ఇది

నడుస్తున్నాం కాళ్ళు పీక్కు పోతేలా. .

ఒకటే పోయి. . . చేతిలో బరువు లేదు

మా మామయ్య ఇచ్చిన చింతకాయ పచ్చడి ఆయనగారి కూతురు అరివేసుకు అప్ప చెప్పి ఆయన నాకు జీవితంలో చేసిన సహాయపు ఋణాన్ని తీర్చు కున్నాను. ఆయన సంతోషించటమే నాకు కావాల్సింది.

బస్సు లేదు... ఆటో లేదు... రిక్షా లేదు.

ఇలా నడుస్తూంటే ఎప్పటికి చేరుతామో వూళ్ళోకి ... మూర్తి చేతు లిట్లు తప్పవు ... తిట్లు ఎలా ఉన్న విగా ప్రోగ్రామ్ తల్లకిందు లయింటున్న మాట వాస్తవం.

చీకటి పడింది... అక్కడక్కడా దీపాలు వెలిగి నయి. దూరంగా తిరుచురాపల్లి నక్షత్రాలతో వెలిగి పోతున్న ఆకాశంలా కనబడుతూంది

అక్కడి దాకా నడవాలా ఇప్పుడు...?

"అయ్య బాబోయ్. మహా తల్లి ... చింతకాయ పచ్చడీ ... నా కొంత ముంచావు గదమ్మా..."

నడుస్తూంటే పక్కగా రైలు పట్టాలు... ఏదో స్టేషనా వస్తుంది. కాస్త రిలీఫ్... దగ్గరి కల్లా వెళ్ళి 'తిరువరంబూర్' అని అరవం మీదుగా ఇంగ్లీషులో ఉన్న పేరు చదువుకుంటూ లోపలకు వెళితే అక్కడ నుండి రెండు గంటలకి కాని తిరుచు రాపల్లికి రైలు లేదు అని నా మొహం మీద ఇన్ని చన్నీళ్ళు చల్లినట్లుగా తెలిసింది.

బయటకు వస్తే నా అదృష్టమే అన్నట్లు ఒక ఆటో రిక్షా కనబడింది.

ఆపి వేలుంగాపుతా అడిగితే మనిషికి అయి దన్నాడు.

గోవిందా... ఇదెక్కడి ఖర్మరా బాబూ..

సావిత్రి, పదండి ... నడుద్దాం ... చూసగా చూసగా బోడి చింతకాయ పచ్చడికోసం ... ఇప్పటికే పెట్టిన బస్సు చార్జీలు కాక మరో పది రూపాయలు తగలేయడం దేనికి. ఎవ్వడన్నా విన్నా నవ్విపోతాడు. ఆ ముసలాయనకు లేకపోతే లేకపోయింది నిహాక్కైనా ఉండనక్కర్లేదా ... ముందుగా ఈ విషయాలన్నీ తెలుసుకోవద్దా! అన్నది కోపంగా...

— దానికి బి. పి. పెరిగిపోతోందన్న మాట!

మా మామయ్య మీద అభిమానం నన్ను ఇన్ని కష్టాలలోకి ఈడ్చి పడేస్తుందని నేననుకోలేదు.

అప్పుడు ఒక లారీ వస్తుంటే చేయెత్తాను...

లారీగాదు ... ట్రాక్టరైనా ఎక్కేటందుకు సిద్ధమే ఆ క్షణాన!

కీచు మోతతో లారీ ఆగింది.

"తిరుచురాపల్లికి తీసుకు వెళతావా?" అన్నాను.

నా మాట వింటూనే వాడు ఇంజన్ కూడా ఆపేసి, ఎక్కండి ... ఎక్కండి ... అలాగే దింపు తాను! అన్నాడు. తెలుగు మాటకు ఆత్మీయత ఉప్పొంగి జల్లవుతున్నది — ఆనందంగా — పది






నిమిషాలు మేం చెప్పే బాధలు తోరణాలన్నిటినీ మెక్కి వేసుకున్నాడు జాలి చూపుతో.

'దేవుడే రక్షించాడు' అన్నట్లుగా కారిపోతున్న కొబ్బరి పీచు సీటుమీద చాలా హాయిగా చల్లగా ఉన్న ఉప్పుట్లుగా విశ్రాంతిగా కూర్చున్నాం. అది నాకు ఆ పైనున్న ఆ దేవుడు పంపిన పూల రథమే.

ఆ కుర్రాడిది గుంటూరు దగ్గర తెనాలిట. ఇరవై ఏళ్ళ క్రిందట ఇంట్లో నుంచి పారిపోయి వచ్చి ఇక్కడ సెటిల్ అయిపోయాడట. మమ్మల్ని కష్టాలలో ఆదుకోవడానికే అన్నట్లుగా!

ఆతగాడు విష్ణుచక్రంలా తిప్పేస్తున్నాడు స్టీరింగును. నా అవే వాళ్ళు లేక ఆ ప్రదేశంలో కిసుక్కున దేనికో గుద్దుకు చస్తే దిక్కేవరు నాయనోయ్ పెనుగులాటతో పూరి మొదట్లోకి వచ్చాం. లారీ ఆపుతూ 'ఫుల్‌గా ఇటుక లోడుంది సార్ పూర్లోకి రాలేను. ఇక్కడే లన్ లోడ్ చేయాలి. మీరు ఇక్కడి నుంచి రిక్షాలో వెళ్ళిపోండి'' అంటగానే క్రిందకు దూకి ఒక రిక్షా వాడిని పిలిచి తెలుగులో మాట్లాడి వాడికి రూపాయిన్నర ఇవ్వండి సార్ మిమ్మల్ని బస్ స్టాండ్‌లో దింపుతాడు'' అన్నాడు.

''థాంక్స్!'' అంటూ ఇద్దరం దిగాం.

రిక్షా ఎక్కబోతూ రెండు రూపాయిలు తీసి కాఫీ త్రాగవోయ్'' అంటూ అతడి చేతిలో పెట్టబోయాను.

''వద్దు సార్! చాలా రోజుల తరవాత చక్కటి తెలుగు విన్నాను. ఆ ఆనందమే మీరు నాకు ఇచ్చే చార్జి... నమస్కారం సార్... ఉంటాను!'' అంటూ ఎంత చెప్పినా వినకుండా లారీ ఎక్కేశాడు.

నా చూపులు అతడి మీద కృతజ్ఞతతో పూర్తిగా తడిసిపోయినవి!

* * *

మా సాపయ్య ఎప్పుడు కనబడతాడా... నేను ఎంత శ్రమ పడి అయిన నిచ్చిన చింత కాయపచ్చడిని ఆయన ప్రియమైన కూతురు అరిసెలకు వండ చేసిందీ చెప్పి ఆయన మెచ్చుకోలును ఎప్పుడు పొందుదామా అని ఉవ్విళ్ళూరుతున్నాను—

హైదరాబాద్ వచ్చిన నాలుగు రోజుల తరవాత ఒక ఉదయం ఎనిమిది గంటలకు ఆ క్షణం ఆసన్నమవ్వనే అయింది.

ఒక్కసారి ఆనందంగా హాయిగా గర్వంగా కాలర్ సర్దుకుంటూ ఎదుట వెళ్ళి గేటు తెరచి ఆయన్ని లోపలికి ఆహ్వానించాను ...

''అవునురా సత్యం! చేతనయితే చేతనవునని అని చెప్పాలి. చేతగాకపోతే చేతగాదని అని చెప్పాలి. లేకపోతే ... డబ్బాడు చింతకాయ పచ్చడినీ అలా బ్రాడిడబ్బులో పోసి తెచ్చావట అట నువ్వెంటనే వెళ్ళారేమోనని అనుకున్నాను. వాళ్ళన్నీ బొంగరంలా తిరిగి అక్కడికి వెళ్ళేటప్పటికి దారుల్లో నీళ్ళు పడ్డాయో రాళ్ళు పడ్డాయో ... అసలు ఆ డబ్బా ఎక్కడ పెట్టారో బూజుపట్టి వాసన కొట్టేసిందట. మూత తీస్తుంటే డోక్కొచ్చేంత వాసనయిందట... రోడ్డు మీద పారేస్తే దారిన పోయే కుక్క కూడా తప్పుకుపోయిందట. ఆ పైనున్న భగవంతుడే నన్ను రక్షించాలి... ఆయన మాటలకు ఫుల్‌స్టాప్ లేదు. కామా లేదు. ★